విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 07, ఆగస్టు 2023

# రాయలసీమను రాక్షస సీమగా మార్చిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - నంద్యాల : రాయలసీమను రాక్షససీమగా వైకాపా ప్రభుత్వం మార్చిందని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి భూమా అఖిలప్రియ ఆరోపించారు. నంద్యాలలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసి ఎన్నుకుంటే ఇలాంటి దాడులు చేస్తా దానికా అని ప్రశ్నించారు. రాయలసీమకు ప్రాజెక్టుల ను తీసుకొని వచ్చింది ఎన్టీఆర్, చంద్రబాబునాయు డు, రాజశేఖర్ రెడ్డిలని మరి రాయలసీమకు మీరేమి చేశారో చెప్పాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు మీటింగ్‌లో ఏమి చెప్పినారో వినకుండా వైసీపీ నాయ కులు అత్యుత్సాహంతో కర్నూల్‌లో ప్రెస్ మీట్ పెట్టి చంద్రబాబు నాయుడుని విమర్శించడం విడ్డూరంగా ఉందని, చంద్రబాబును తిట్టాలి జగన్ వద్ద పదవులు తీసుకోవాలనే విధంగా వైసీపీ నాయకులు పనిచేస్తున్నారని ఘాటుగా ఆరోపించారు. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా బనకచర్లకు నీటిని తరలించి రాయలసీమను సస్యశ్యామలం చేయాలని బాబు తప్పిస్తున్నారన్నారు. ఆళ్లగడ్డలో గంగుల కుటుంబం కమిషన్ రాజకీయాలు, నీచ రాజకీయాలు చేస్తున్నారని, ఇంట్లో కొడుకుకు సలహాలు ఇవ్వలేని నువ్వు ప్రభుత్వానికి, జలవనుల శాఖకు ఏమి సలహాలు ఇస్తారని గంగుల ప్రభాకర్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. సిద్దేశ్వరం ప్రాజెక్టు కమిటీ వేసి రైతు లకు న్యాయం చేస్తామని చంద్ర బాబు చెప్పారని, ఆళ్లగడ్డకు ముఖ్యమంత్రి వచ్చిన ప్పుడు రైతుల గురించి ఒక్కమాట అడగలేదు ఎక్కడైనా కమిషన్లు వస్తాయా వాటి గురించి మాత్రమే మాట్లాడారని పేర్కొన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆళ్లగడ్డకు వచ్చి అభివృద్ధి కోసం వంద కోట్లు ఇస్తా మని చెప్పారని, మరి ఇంతవరకు ఏ ఒక్క కోటి రూపాయలు అయినా వచ్చిందా అని మాజీమంత్రి భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు కృపాకర్, మధుసాయి, టిడిపి నాయకులు అజ్మీర్, శీలం భాస్కరరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని నంద్యాల జిల్లా రవాణా శాఖ అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర రావు తెలిపారు. ఆదివారం చాగలమర్రి పట్టణంలోని మల్లెవేముల బస్టాండు సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో అధికలోడుతో వెళుతున్న మూడు వాహనాలు, చాగలమర్రి పట్టణంలో గతంలో పట్టుబడి జరిమాన కట్టని రెండు వాహనాలపై తిరిగి కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. వాహనదారులు సరైన ధృవపత్రాలు లేకుండా వాహనాలు నడపరాదన్నారు.

## పిచ్చికుక్క దాటికి మూడు గ్రామాలు విలవిల

విశాలాంధ్ర - రుద్రవరం : పిచ్చికుక్క దాడిలో మూడు గ్రామాలకు చెందిన మూగజీవాలు విలవిలలాడుతున్న సంఘటన మండలంలోని నక్కల దిన్నె, మందలూరు, చందలూరు గ్రామాలలో చోటు చేసుకుంది. ఆదివారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చందలూరు మందలూరు నక్కల దిన్నే గ్రామాలలో పాడి రైతులు గేదెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్న భాస్కర్, మస్తాన్, పుల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, గుర్రప్ప, శ్రీనివాసరెడ్డిలు గేదెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నా ర న్నారు. ఈ మూడు గ్రామాలలో ఉన్న మూగజీవాలను పిచ్చికుక్క గత మూడు రోజులుగా దాడి చేస్తుందన్నారు. ఎక్కడ ఉంటుందో తెలియదు ఎలా వస్తుందో తెలియదు అదును దొరికితే చాలు జీవాలపై పడి దాడి చేస్తుందన్నారు. చందలూరు గ్రామానికి చెందిన ఉమాదేవి అనే బాలికపై కుక్క దాడి చేయడంతో గత రెండు రోజులుగా నంద్యాలలోని వైద్యశాలలో చికిత్స పొందుతుందన్నారు. పిచ్చికుక్క గ్రామాలలో తిరుగుతు దడంతో ఏ క్షణంలో గ్రామాలలోని మనుషులపై దాడి చేస్తుందో అని భయం దోళన చెందుతున్నామన్నారు. పిచ్చికుక్క దాడిలో గాయాల పాలైన మూగ జీవా లకు పశు వైద్య సిబ్బంది టీకాలను వేస్తున్నారు. పంచాయితీ అధికారులు స్పం దించి పిచ్చికుక్క దాడి నుండి అటుగ్రామస్తులను, మూగజీవాలను రక్షించేలాగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన వారు కోరుతున్నారు.

### ప్రజా గాయకుడు గద్దర్

విశాలాంధ్ర - డోన్ రూరల్ : ప్రజా గాయకుడు గద్దర్ మృతి చెందడం బాధాకరమైన విషయమని రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి భూసన్న అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్‌లో భూసన్న మాట్లాడుతూ నిరంతరం తన ఆట పాటలతో ప్రజలను చైతన్య పరచిన విప్లవ కవి ఎప్పటికీ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకుని ఉంటారని ఆయన తెలిపారు. ఇప్పటి యువకులకు మార్గదర్శి గద్దర్ అని, తన పోరాట పటిమతో యువతను ఆకట్టుకునే విధంగా గద్దర్ జీవితం కొనసాగిందని అటువంటి విప్లవ యోధున్ని కోల్పోవడం బాధాకరమని తెలిపారు.

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..!

విశాలాంధ్ర - అవుకు : ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని అవుకు మండల తెదేపా నాయకులు గూడాల సోదరులు మురళీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గూడాల బ్రదర్స్ మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ ను అడ్డుకొని టిడిపి శ్రేణులపై వైసీపీ గుండాలు చేసిన రాళ్ల దాడి హేయమైన చర్య అని వారు తీవ్రంగా ఖండించారు. పుంగనూరులో స్థానిక మంత్రి అనుచరుల చర్యలు గుండా రాజకీయాలకు నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయుడు సభలకు, లోకేష్ యువగళం పాదయాత్రకు అశేష జనవాహిని చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక ఇలాంటి పైశాచిక ఆనందానికి తెర లేపుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎక్కడ చూసినా దాడులు, అక్రమకేసులు, ప్రభుత్వంపై ఆక్రమ కేసులు పెట్టడం, నంద్యాలం అంటే ఇదేనా అని గూడాల బ్రదర్స్ ప్రశ్నించారు. ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడటం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. జగన్ అసమర్థతతో ప్రాజెక్టులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో నీటిపారుదల రంగానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. టిడిపి పాలనలో 23 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదే అన్నారు.

### కార్యకర్త మృతికి నివాళులర్పించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బొబ్బల బాల గుర్రెడ్డి (72 సం:) అకాల మరణం చెందినందున, వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బనగానపల్లె మాజీ శాసన సభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి, బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, టీడీపీ మదన్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

### 8వ వార్డులో సీసీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 8వ వార్డు పరిధిలోని తోటపల్లె ప్రాంతంలో 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్ తోహిద్, వార్డు ఇంచార్జి పఠాన్ నిజాంఖాన్, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఇంజనీర్లు పాల్గొన్నారు. వార్డులో ఎమ్మెల్యే పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి చేపడుతున్నామని, దశల వారిగా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

**Change of Name**

I REDDYPALLI DASTAGIRIBI (old name) W/o MOHAMMAD SOHEL SHAIK, H No 26-607-Z-37-C, VC COLONY, RS ROAD Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name REDDYPALLI DASTAGIRIBI (old name) TO SAKEENA MAHEEN SHAIK (new name) and known as SAKEENA MAHEEN SHAIK

# డ్రాగన్ సాగు ఎంతో బాగు... పెట్టుబడి తక్కువ...ఆదాయం ఎక్కువ

-ప్రకృతి వ్యవసాయం లాభసాటి - టన్ను ధర రూ.50 వేలు
- ఆసక్తి చూపుతున్న రైతన్నలు

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆరుగాలం కష్టించి పంటలు సాగు చేసే రైతన్నలు ప్రతి ఏడాది ఏదో ఒక రూపం లో నష్టాలను చవి చూస్తున్నారు. దీంతో రైతులు పత్తి వంటల వైపు దృష్టి సారిస్తున్నారు. ఒకప్పుడు మామిడి తోటల వైపు మొగ్గు చూపేవారు. ప్రస్తుతం డ్రాగన్ ఫ్రూట్స్ సాగుకు వాతావరణం అనుకూలంగా ఉండటంతో రైతులు దృష్టి సారిస్తున్నారు. పైగా ఒకసారి మొక్క నాటితే 20 నుంచి 25 ఏళ్లపాటు పంట దిగుబడి వస్తుంది. ఉమ్మడి జిల్లాలో 50ఎకరాల దాకా ఈ పంట సాగు చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో 15ఎకరాల్లో, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఆరు ఎకరాల్లో ఈ పంటను కొత్తగా రైతులు సాగు చేశారు. చాగలమర్రిలో ఉల్లి రమేష్ అనే రైతు నాలుగు ఎకరాల్లో పంట సాగు చేసి రైతులకు ఆదర్శంగా నిలిచారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా డ్రాగన్ ఫ్రూట్ సాగు చేశారు. డ్రాగన్ ఫ్రూట్ రైతులను ఆకర్షిస్తోంది. ఆరుగాలం కష్టించి నష్టపోతున్న రైతన్నలకు ఆదాయం తెచ్చిపెడుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వస్తుండడంతో ఇప్పుడు అందరూ డ్రాగన్ ఫ్రూట్ తోటల సాగువైపు దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 50వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. మొక్క నాటితే 20 నుంచి 25ఏళ్ళ పాటు దిగుబడి వస్తుంది. ఎకరాకు 5నుంచి 10టన్నులు దిగుబడి రావడంతోపాటు టన్ను రూ. 50 వేల నుంచి రూ.ఒక్క వరకు ధర పలుకుతుండడంతో మరి కొందరు రైతులు కూడా పంట సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

నాలుగు ఎకరాల్లో ఐదు వేల మొక్కలు...: ఏడాది క్రితం ఈ పంట సాగు చేసి నాలుగు ఎకరాల్లో ఐదు వేల మొక్కలు నాటారు. ఎకరాకు 500స్తంభాల ప్రకారం నాలుగు ఎకరాల్లో రెండు వేల సిమెంట్ స్తంభాలను కొనుగోలు చేశారు. డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను తైవాన్ నుంచి తెప్పించుకొని నాటారు. దాదాపు ఎకరాకు రూ.3 లక్షల ప్రకారం రూ.12 లక్షల దాకా ఖర్చు చేశారు. 25 ఏళ్ల పాటు డ్రాగన్ ఫ్రూట్ దిగుబడి వస్తుంది. ఎకరాకు 5నుంచి 10టన్నుల దిగుబడి ఉంటుంది. టన్ను రూ.50వేలు నుంచి రూ.ఒక్క వరకు ధర పలుకుతుంది. పెట్టిన పెట్టుబడి ఏడాదిలోపే వస్తుంది. మొక్కల వయసు పెరిగే కొద్ది కొమ్మలు కూడా విస్తరిస్తుంటాయి. ఫలితంగా పూత పెరిగి పండ్ల దిగుబడి బాగుంటుంది. యాజమాన్య పద్ధతులు పాటిస్తే మొదటి ఏడాదే పెట్టిన పెట్టుబడి వస్తుంది.

జిల్లాల డ్రాగన్ ఫ్రూట్...: 15 రోజులకొకసారి పండ్లు కోతకు వస్తాయి. దిగుబడి గుజరాత్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. వ్యాపారులే వచ్చి టన్నుల ప్రకారం కొనుగోలు కిస్తారు. తోపుడు బండ్ల వ్యాపారులు తోటల వద్దకే వెళ్లి కేజీ రూ. 200 ప్రకారం కొనుగోలు చేస్తారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసిన రైతు ఉల్లి రమేష్ తోటను వివిధ గ్రామాల రైతులు సందర్శించి సాగు విధానాల గురించి అడిగి తెలుసుకుంటున్నారు. డ్రాగన్ ఫ్రూట్ వివిధ ఔషధాలకు కూడా.. ఉపయోగపడుతుందని వైద్యులు పేర్కొంటు న్నారు. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని చెబుతున్నారు. ఉల్లి రమేష్ తోపాటు మరి కొందరు రైతులు కూడా పంట సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

రాయితీలు కల్పించాలి - ఉల్లి రమేష్, చాగలమర్రి

డ్రాగన్ ఫ్రూట్ సాగుకు రాయితీ కల్పించాలి. ఉద్యానశాఖ ద్వారా సబ్సిడీ ద్వారా నిధులు మంజూరు చేయాలి. నాలుగు ఎకరాల్లో ఎకరాకు రూ.12 లక్షల దాకా ఖర్చు చేశా. ఉద్యానశాఖ ద్వారా రాయితీ కల్పిస్తే మరో రెండు ఎకరాలు సాగు చేస్తాను. ఏడాదిలోనే నాలుగు టన్నుల దిగుబడి వచ్చింది. మార్కెట్ సౌకర్యం కల్పించాలి.

- సుబ్బారాయుడు,రైతు, బ్రాహ్మణపల్లె

మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. ఉపాధి నిధులతో అర ఎకర డ్రాగన్ ఫ్రూట్ సాగు చేశా. పంట ఏపుగా పెరిగి, దిగుబడి వస్తోంది. యాజమాన్య పద్ధతులపై అధికారులు సూచనలు, సలహాలు ఇవ్వాలి. డ్రాగన్ ఫ్రూట్ సాగుకు పెట్టుబడి తక్కువ.

## వినూత్నమైన రీతిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో వినూత్నమైన రీతిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. నాలుగు రోజులుగా వినూత్నమైన రీతిలో రిలే దీక్షలు చేస్తున్న ఉద్యోగులు ఆదివారం రక్తదానం చేసి సిఎం జగన్ చిత్రపటానికి రక్తాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపీ వైద్య విధాన పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిరి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే మా న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి సమాన పనికి సమాన వేతనం, పీఆర్సీ 2010, 2014 రాష్ట్ర విభజనకు ముందు రెగ్యులర్ ఎంప్లాయిస్ కు ఇస్తున్న బేసిక్ పే ఇవ్వాలని, ఇప్పుడు కూడా అదే విధంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కన్సాలిడేటెడ్ జీతం మాత్రమే ఇస్తున్నారని, ఆలా కాకుండా పీఆర్సీ 2010, 2014 రాష్ట్ర విభజనకు ముందు 100శాతం గ్రాస్ ఇచ్చే విధంగా అమలు చేయాలన్నారు. నోటిఫికేషన్, మెరిట్, రోస్టర్ ద్వారా ఎంపిక చేయబడి సంవత్సరాలుగా వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగస్తునికి రెగ్యులర్ చెయ్యా లని కోరారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఏకారణం చేతనైన మరణిస్తే వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కు హెల్త్ కార్డ్ సదుపాయం కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగస్తులతో సమానంగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు కూడా అన్ని రకాల సెలవుల సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా మెడికల్, హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగస్తులకు (సంపాదిత సెలవు, హెచ్‌పిఎల్ సెలవు తప్ప) అమలు చేయాలన్నారు.

## జిల్లా స్థాయి ఫుట్ బాల్ జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్పీజీ మైదానంలో 13 సంవత్సరాల లోపు నంద్యాల జిల్లా బాల బాలికల జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు కెత వినయసాగర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, ఫుట్ బాల్ జిల్లా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జి.రవికృష్ణ, జిల్లా క్రీడా ప్రాధికార అధికారి నరసింహారావు అతిథులుగా పాల్గొని పోటీలు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు వినయ సాగర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా తరుపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే 13 సంవత్సరాల లోపు బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని, ఒక్కో జట్టుకు 20 మంది ప్రాబబుల్స్ ని ముందు ఎంపిక చేసి తదుపరి 16 మందితో కూడిన తుది జట్టు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ ఫుట్ బాల్ అన్నారు. ప్రాథమిక పాఠశాల దశలోనే మంచి నైపుణ్యం కల క్రీడాకారులను గుర్తించి శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మన దేశంలో ఫుట్ బాల్ క్రీడ అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా క్రీడాధికారి నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుల జెడ్.ఎస్.పి. దివాకర్, నంద్యాల దయానిస్ కార్యదర్శి స్టాన్లీ విలియమ్స్, ఫుట్ బాల్ సంఘం కార్యదర్శి అనిల్ బాబు, కోశాధికారి జగదీష్, ఉపాధ్యక్షులు రాజు, ఫిజికల్ డైరెక్టర్ రాజా చక్రవర్తి, నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 158 ఫుట్ బాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా జట్టు ఎంపిక కోసం జరిగిన పోటీలలో ప్రారంభ మ్యాచ్ కు ముందు అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

## రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్న చంద్రబాబు

విశాలాంధ్ర - నంద్యాల : అధికారం ఎలాగైనా చేజిక్కించుకోవాలన్న దుర్మార్గపు

ఆలోచనతో చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రావణ కాష్టాన్ని రగులుస్తున్నారని, ఏకంగా ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులపై, పోలీసు వ్యవస్థ పై దాడులకు తెగబడి తీవ్రంగా గాయ పరిచిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పుంగ నూరులో చంద్రబాబు, మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఎవరో ఒకరిని బలి తీసుకొని ఆ ఘటన ద్వారా ప్రజల్లో సానుభూతి పొందాలని వ్యూహం పన్నుతున్నారని, చంద్రబాబు చేస్తున్న దుర్మార్గపు, కుట్రపూరిత ఆలోచనలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ప్రజల రక్షణ కల్పించే పోలీసులపై దాడులు చేయాలని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తూ టిడిపి నాయకులను దాడులకు పురికొల్పడం అత్యంత దారుణ మైన హేయమైన చర్యలని, వీటిని తాము తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. అధికారం కోసం ప్రజలలో సానుభూతి కోసం అశాంతిని నెలకొల్పి గొడవలు సృష్టించాలన్న చంద్రబాబు కుయుక్తులు, కుట్రలను ప్రజలు గమనించా లన్నారు. నంద్యాల ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావలి, వైఎస్ఆర్సీపీ కౌన్సిలర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

### ట్రై సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని పెద్దవంగలి గ్రామంలో ట్రై సైకిల్ ను ఆళ్లగడ్డ నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఉపుల సుబ్బరాయుడు అలియాస్ కుంటన్న అనే దివ్యాంగునికి సుమారు 30వేల రూపాయల విలు వ చేసే బ్యాటరీ ట్రైసైకిల్‌ను అంద జేసారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మున్ముందు మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఓబయ్య, నాగేశ్వరరావు, రమణారెడ్డి, లక్ష్మయ్య, నరసయ్య, నరసింహులు, గౌస్, హరిశ్చంద్రారెడ్డి, రామచంద్ర రెడ్డి, టీఎన్ఎల్ పుల్లయ్య, శంకర్ రెడ్డి, ఎంసీ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

### త్రాగునీటి పథకం విధ్వంసం పై యుద్ధ భేరి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ప్రాజెక్టుల విధ్వంసం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ. 116 కోట్ల నిధులతో చేప ట్టిన నాన్ అమృత్ స్కీమ్ ఇంటింటికి త్రాగునీటి పథకం విధ్వంసం పై యుద్ధ భేరి కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పెండి ంగ్ పనులను పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా వైసిపి ప్రభుత్వాన్ని నిలదీశారు.

## అనుమతి లేని మందులు నిలుపుదల

విశాలాంధ్ర - వెలుగోడు : గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ద్వారా వెలుగోడు మండల రైతులకు 50శాతం సబ్సిడీతో వరి విత్తనాలను పంపిణీ చేశారు. గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం కింద మండలంలోని 10యూనిట్లను కేటాయించామని, వెలుగోడు-8, మోత్కూరు- 1 బోయరేవుల-1లో వరి పంపిణీ చేశారు. మోత్కూరు గ్రామంలో బోగోలు సుభాష్ చంద్రబోస్ అనే రైతు వరి ఎన్డిఎల్ఆర్7 విత్తనాలను నాటుచుండగా ఏఓ పవన్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం కింద ఎంపికయిన రైతులకు రైతు శిక్షణ కేంద్రం వారు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, రైతు తన సొంతంగా విత్తనాలను వేరొక రైతులకు ఇవ్వడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని తెలియజేయడమైనది. రైతులు, హాసేన్, విజయ్, రామాంజనేయులు పలువురు పాల్గొన్నారు. వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలోని పురుగుల మందు దుకాణాలను ఆకస్మికంగా వ్యవసాయ, పోలీసు శాఖ వారు తనిఖీ చేయగా, ఎటువంటి అనుమతి పత్రాలు చూపని కారణంగా 1,87,000 రూపాయల విలువగల 27లీటర్ల మందుల అమ్మకాలను నిలుపుదల చేయడమైనది. వ్యవసాయ అధికారి పవన్‌కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది మాధవరావు పాల్గొన్నారు.

### ఏటి గంగమ్మకు బోనాలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో ఆదివారం గంగపుత్రులు ఏటి గంగమ్మకు మంగళ వాయిద్యాలతో బోనాలను తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో కుందూనదికి చేరుకున్నారు. అక్కడ గంగమ్మ, పోతురాజు ప్రతిమలను తయారు చేసుకుని ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, మొక్కుబడులు తీర్చుకున్నారు ప్రతి సంవత్సరం గంగపుత్రులు వేడుకగా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

### నూతన శివాలయానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం సంజీవనగర్ తండా గ్రామానికి చెందిన నూతన శివాలయానికి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆర్థిక సాయం చేస్తామని మాటిచ్చారు ఆ మాట ప్రకారం ఈరోజు గ్రామ నాయకులకు ఎమ్మెల్యే సొంత నిధులు నుండి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. సంజీవనగర్ తండా గ్రామ నుంచి వచ్చిన నాయకులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాటిచ్చినారంటే కచ్చితంగా నెరవేరుస్తారని మా శివాలయం కొరకు ఆర్థిక సాయం చేసినందుకుగాను మా గ్రామం తరపున ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవనగర్ తండా చెందిన నాయకులు శివ నాయక్, వెంకటేశ్వర నాయక్, దశరథ నాయక్, బద్ద నాయక్, హౌలాలి నాయక్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### భవిష్యత్తు గ్యారెంటీ ప్రారంభం



విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో మీ భవిష్యత్తు భరోసా కొరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, సతీమణి బీసీ ఇందిరమ్మ ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకోగానే గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిసి జనార్ధన్ రెడ్డి, బీసీ ఇందిరమ్మ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత టీడీపీ ప్రభుత్వంలో రామతీర్థం గ్రామంలో జరిగిన అభి వృద్ధి కార్యక్రమాలు బుక్ లెట్ అందించారు. వారు మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఏడాదికి ప్రతి కుటుంబానికి 1,22,000 రూ లబ్ధిచే చేకూరుతుందని పేర్కొన్నారు. తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి15000, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500,దీపం పథకం ద్వారా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి 3000 అన్నదాతకు ఏడాదికి 20000 ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం ద్వారా ప్రజలకు లబ్ధిచే కోరుతుందని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తనను, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని గెలిపించి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. మాజీ మండల అధ్యక్షుడు అంబాల రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, బిసి మదన్ భూపాల్ రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, పిపి మురళీమోహన్ రెడ్డి, మద్దిలేటి, రాముడు, బాదుల్లా, బాలస్వామి, గురు మోహన్ యాదవ్, రామయ్య, బాల నాయుడు, శివుడు, సుధాకర్,వెంకటేశ్వర్లు, చిన్న మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 07, ఆగస్టు 2023



# బాలనాగన్న స్తూపావిష్కరణ జయప్రదం చేద్దాం

**విశాలాంధ్ర - ఆదోని రూరల్ :** కార్మిక,కర్షక, కష్టజీవుల ఆశాజ్యోతి కీర్తిశేషులు కామ్రేడ్ ఓ.బాలనాగన్న స్తూపావిష్కరణ కార్యక్రమాన్ని హమాలీలు ఆటో యూనియన్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయా సంఘాల ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో పార్టీని అభివృద్ధి చేసిన ఘనత బాలనాగన్నకే దక్కింది అన్నారు. కలమశం లేని మహా వ్యక్తి,పేదోనికి అండగా నిలుస్తూ పెట్టుబడిదారీ, పెత్తందారుల వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన మహా ఉద్యమకారుడు బాలనాగన్న అని కొనియాడారు. ఈనెల 8వ తేదీన ఇస్వి రోడ్డులోని ఏర్పాటు చేసిన స్తూపావిష్కరణ కార్యక్రమానంతరం శుక్రం పేటలోని జంబులింగేశ్వర కళ్యాణమండపంలో ఉదయం గం,,10లకు సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, కార్మికులు,కర్షకులు, కూలీలు,ఉద్యోగులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్య క్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఫర్టిలైజర్స్ హమాలీ సంఘం నాయకులు,ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# మహా ధర్నాను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - పత్తికొండ :** ఈనెల 9న విజయవాడలో జరిగే కార్మిక, శ్రామిక, మహా గర్జన, మహా పదావో లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయా లని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామ చంద్రయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ కూడలిలో చేపట్టిన బైక్ ర్యాలీని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం మొత్తం బడా కార్పోరేట్ల చేతుల్లోకి వెళ్ళిందని విమర్శించారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో దళితులు, మహిళలు, మైనార్టీల పైన రోజురోజుకి దాడులు పెరిగిపోయాయని విమర్శించారు. దేశాన్ని రక్షించాలని కోరుతూ ఈనెల 9న విజయవాడలో తలపెట్టిన మహా ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంట య్య,రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, ఏఐటీ యూసీ నాయకులు మాదన్న, రాజప్ప, గుండు భాష, రామచంద్ర, ఉచ్చీరప్ప, సంజన్న, రంగస్వామి, వీరేష్, తిమ్మన్న, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సీపీఐ సంతాపం

ప్రజా ఉద్యమాలకు గద్దర్ మృతి తీరనిలోటు

బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి

**విశాలాంధ్ర - కర్నూలు :** ప్రజా గాయకుడు, జననాట్యమండలి వ్యవస్థాపకులలోఒకరు, ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాడిత, పీడిత ప్రజల కోసం, భూమి కోసం భుక్తి కోసం జరిగిన అనేక పోరాటాల్లో గద్దర్ ప్రముఖ పాత్ర పోషించారని, పీడిత అణగారిన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రజా కళాకారుడు గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం చెందడం చాలా బాధాకరమని,కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన మృతి తీరని లోటని సిపిఐ జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.పీడిత, తాడిత వర్గాలప్రజల కోసం జరిగిన అనేక ఉద్యమాలకు పాటల ద్వారా ఉత్తేజపరుస్తూ, ప్రజలను చైతన్యవంతం చేశారని తన జీవితాన్ని విప్లవోద్యమానికి, ప్రజల కోసం,త్యాగం గొప్ప ప్రజా కళాకారుడని ఆయన మృతి తాడిత పీడిత,కార్మిక, కర్షకులకు తీరని లోటుఅని ఆయన మృతికి సిపిఐ తరపున ఘనంగా నివాళులు, జోహార్లు అర్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# పిల్లలకు చదువులో క్రీడల వల్ల ప్రయోజనం

**విశాలాంధ్ర - కర్నూల్ సిటీ :** విద్యార్థులు చిన్నతనం నుండే క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత పెరిగి చదువులోనూ రాణించే అవకాశం ఉంటుందని ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని పెద్ద మార్కెట్ మున్సిపల్ పార్కులో తైక్వాండో సీనియర్ శిక్షకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తైక్వాండో ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఉచితంగా క్రీడాకారులకు వాటర్ బాటిళ్ల ను డాక్టర్ శంకర్ శర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో, చదువులో రాణించాలంటే మెరుగైన ఆరోగ్యం ఉండాలని సూచించారు. ఇందులో భాగంగా విద్యార్థులు బయట ఆహార పదార్థాలను తినకుండా ఇంటిలో చేసిన ఆహార పదార్థాలను మాత్రమే తినాలని సూచించారు. కలుషితమైన నీరు తాగడం వల్ల కలరా, గ్యాస్ట్రోఎంట్రైటీస్, డయేరియా, టైఫాయిడ్ ,హెపటైటిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఇంటి నుండి స్వచ్ఛమైన మంచినీరు తీసుకునేందుకు వీలుగా వాటర్ బాటిల్లను అందజేసినట్లు వివరించారు. విద్యార్థులు థైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం వల్ల ఫిజికల్ ఫిట్నెస్ పెరుగుతుందని, యోగ, ప్రాణాయామం, ధ్యానం వంటి ఆరోగ్యాన్ని పెంపొందించే ఎక్సర్సైజులు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే సెల్ ఫోన్లను అతిగా వినియోగించడం వల్ల ఊబకాయం వంటి సమస్యలతో బాధపడుతున్నారని వివరించారు.అలా కాకుండా క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్య మెరుగుపడి చదువులో రాణిస్తారని చెప్పారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. రోహిత్, నాగరాజు, ఊర్మిళ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ బైక్ ర్యాలీ

**విశాలాంధ్ర - కర్నూల్ సిటీ :** ఈనెల 9న కార్మిక సంఘాల దేశవ్యాప్త మహా పదావో ను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప ఆదివారం స్థానిక బళ్లారి చౌరస్తాలో జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బళ్లారి చౌరస్తా నుండి రాజు విహార వరకు కొనసాగింది. అనంతరం ఎస్ మునెప్ప మాట్లాడుతూ ఆగస్టు 9న విజయవాడలో జరిగే కార్మిక శ్రామిక మహాగర్జన, మహా పదావో లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలన్నారు. దేశాన్ని మొత్తం బడా కార్పొరేట్లర్లు అంబానీ, ఆదానికి అప్పజెప్పడంతో పాటు మతాలు, కులాల మధ్యన చిచ్చు పెడుతూ ప్రజాస్వా మ్యాన్ని కాలరాస్తుందని వాపోయారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలు,క్రిస్టియన్లు, గిరిజనుల పైన దాడులు పెరిగాయన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం విమర్శించారు. దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఈ దేశాన్ని రక్షించాలి సేవ్ పబ్లిక్ సెక్టార్ కాపాడాలని విజయవాడలో మహా ధర్నా కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్, డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు, హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం,రంగనాయకులు,నాగేంద్ర, భాష, నరసింహు లు, ఫాతిమా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, సాయి పాల్గొన్నారు.

## పునరాభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన

**విశాలాంధ్ర - కర్నూల్ సిటీ :** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం శంకుస్థాపన చేశారు. కర్నూలు రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారంలో పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు శాసనసభ్యులు హాఫిజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై. రామయ్య, రైల్వే శాఖ సీనియర్ డిఎన్సి లైన్స్ అనిల్ కుమార్, రైల్వే శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మన కర్నూలు సిటీ ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. దక్షిణాది రాష్ట్రాలను హైదరాబాదు తో అనుసంధానం చేస్తున్న ముఖ్యమైన మార్గాలలో ఉన్న కర్నూలు నగర ప్రజల సౌకర్యార్థం దాదాపుగా రూ.42.62 కోట్ల వ్యయముతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైంది అని అన్నారు.రైల్వే వ్యవస్థ అతి పెద్ద వ్యవస్థని ఈ వ్యవస్థను రక్షించుకోవడంలో హక్కులతో పాటు మనకు కూడా కొన్ని బాధ్యతలు ఉంటాయని అన్నారు. రైల్లో ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు టికెట్ కొనాలని, రైల్వే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఉద్యమాల సమయంలో రైల్వే ఆస్తులకు నష్టం కలవకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే అన్నా రు. ముఖ్యంగా కర్నూలు పట్టణం నుండి మచిలీపట్నంకు వెళ్లే ట్రైన్ ను పునరుద్ధించాలని అలాగే ఈ ట్రైన్ మూడు రోజులకు ఒకసారి కాకుండ ప్రతిరోజు వెళ్లేలా చూడాలని, కర్నూలు నుండి విజయవాడకు రోడ్డు మార్గం సరిగా లేనందున ప్రజానికం రైల్వే ప్రయాణంపై ముగ్గు చూపుతారు కావున ప్రతిరోజు కర్నూలు నుండి విజయవాడకు రైలను నడపాలని, ఈ రైల్వే స్టేషన్ కు ఫిట్ లెన్స్ ఏర్పాటు చేయాలని, వర్క్ షాప్ కూడ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను ఎంపీ కోరారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి రాఘువేంద్ర,ప్రజా సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధు లు, ఎన్సిసి విద్యార్థులు, వివిధ పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భయభ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదు

**విశాలాంధ్ర - హొళగుంద :** జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాలతో పత్తికొండ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణతో ఆలూరు సిఐబి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసులతోపాటు పోలీసు సిబ్బంది 60 మంది రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు ఆదివారం పోలీసు కవాతు నిర్వహించారు పోలీస్ స్టేషన్ నుండి కవాతు బస్టాండు పెద్ద మసీదు, కోట వీధి పురవీధుల గుండా నిర్వహించారు. కోగిల తోటలో ఆర్ పి ఎఫ్ పోలీస్ కవాతు నిర్వహించారు. ఇటీవల హొళగుందలో జరిగిన మత అల్లర్ల సందర్భంగా పోలీసు కవాతు నిర్వహించామని తెలిపారు. మత అల్లర్లలో అమాయక ప్రజలకు భయభ్రాంతులను పెట్టినా ఇబ్బంది పెట్టిన సహించేది లేదని హెచ్చరించారు ప్రజలకు భద్రత కల్పించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉన్నదని అన్నారు కోయిల తోటలో ఇరువర్గాలు ఘర్షణ దిగినందుకు కేసు నమోదయిందని అందువల్ల పోలీసు కవాతు నిర్వహిం చడం జరిగిందని అన్నారు. పోలీసు కవాతులు పోలీసులు గురు ప్రసాద్ జనార్ధన్ రాజగోపాల్ విజయ్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో బాలుడు మృతి

**విశాలాంధ్ర - సి.బెళగల్ :** పాముకాటుతో బాలు మృతి చెందిన సంఘటన బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సి బెళగల్ మండల పరిధిలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో ఆదివారం సీడు పత్తి పొలములో పాముకాటుకు గురై తండ్రి బోయ సోమన్న, తల్లి నాగవేణి లా పెద్ద కుమారుడు ధరణి (14)అనే బాలుడు మృతి చెందాడు. సీడు పత్తి పొలంలో పనిచేస్తూ ఉండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పాము కాటుకు గురయ్యాడు. వెంటనే అక్కడనే పొలంలో పనిచేస్తున్న తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పడంతో వెంటనే చికిత్స కొరకు గూడూరు హాస్పిటల్కు తరలించారు. హాస్పిటల్‌కి చేరేలోపే చనిపోయినట్లు తెలిసింది. బోయ సోమన్న వైఫ్ ఆఫ్ నాగవెణిలకు ముగ్గురు కుమారులు. పాము కాటుకు గురై మృతి చెందిన ధరణి పెద్ద కుమారుడు చేతికి వచ్చిన కొడుకు పాము కాటుకు గురై మరణించడంతో ఆ తల్లిదండ్రుల రోధన అంతా ఇంతా కాదు. పాముకాటుకు ధరణి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# వేదావతి నది ప్రాజెక్ట్ 8 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలి

**విశాలాంధ్ర - హొళగుంద :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు ఆలూరు పట్టణం సిద్దేశ్వర కాలనీ నందు సమావేశం నిర్వహించుకోవడం జరిగిందీ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కె. భూపేష్ వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి వి.రంగన్న లు పాల్గొనడం జరిగింది ప్రధానంగా వేదావతి ప్రాజెక్టు సమగ్ర అభివృద్ధి గురించి కార్యచరణ రూపదాల్చడం జరిగినది ఆగస్టు మూడవ తేదీన ధర్నా కార్యక్రమాలు ఆగస్టు 9,10వ తేదీలలో 48 గంటల నిరాహార దీక్ష ఆగస్టు 31వ తేదీన బస్సు యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది పెయింటింగ్ ఉన్న ప్రాజెక్టును పూర్తి చేయాలని వేదవతి ప్రాజెక్టు 8టీఎంసీల సమర్థంతో నిర్మించాలి భూములు కోల్పోయి నటువంటి రైతులకు నష్టపరహారం ఇవ్వాలని పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని ఆగస్టు 16 నుండి విశాఖ నగరంలో ప్రారంభమై బస్సు యాత్ర ఆగస్టు 31వ తేదీన ఆలూరు కు చేరుకుంటుంది ఈ బస్సు యాత్ర కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొంటున్నారు ఆగస్టు 17, 18, 19 తేదీలలో కలిసొచ్చే అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని పలు తీర్మానాలు చేయడం జరిగినది పశ్చిమ ప్రాంతంలో అత్యంత వెనుకబడినటు వంటి ఆలూరు తాలూకా అభివృద్ధిలో పూర్తిగా నిర్వీర్యం కావడం జరిగినది ఆవేదన వ్యక్త చేశారు అదేవిధంగా సిద్దేశ్వర కాలనీలో సీసీ రోడ్లు వీధి స్తంభాలు ఇంటి పన్ను కట్టించుకొని ఇంటింటికి నీటి కొళాయి ఏర్పాటు చేయాలని డ్రైనేజ్ మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది 17మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షులుగా కె. భూపేష్ అధ్యక్ష కార్యదర్శులుగా జె.ఉల్లి గప్ప జె.నరసింహులు సహాయ కార్యదర్శిగా వి.లక్ష్మి ఉపాధ్యక్షులుగా వన్నూరు స్వామి కోషాధికారిగా జే. శివప్పను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఎస్ఎస్ భాష రాజు హుస్సేన్ అమ్మ ఓబులేష్ ఖాదర్ ఎల్లప్ప మారెన్న తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**విశాలాంధ్ర - ఆదోని రూరల్ :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆదోని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ నాయకుల స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ ఇన్చార్జి నీలకంటప్ప మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కోలార్ జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మోడీలు ఉన్న పేరుతో లలిత్ మోడీ నేరం మోడీలు ఆర్థిక నేరాలు చేసి దేశం నుంచి పారిపోయిన వారిని ఉద్దేశించి మాట్లాడిన రాహుల్ గాంధీ ప్రధానమంత్రి రాజకీయ కక్షతో గుజరాత్ సూరత్ కోర్టులో రెండు సంవత్సరాల శిక్ష రాహుల్ గాంధీకి శిరీక్ష విధించిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. ప్రజాస్వామ్య విజయానికి 2024 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం తధ్యమనే ధీమా వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్ రాష్ట్ర కార్యదర్శి మారుతిరావు, పట్టణ కార్యదర్శి సాయినాథ్, దేవి శెట్టి వీరేష్, శ్రీనిత్,జయరాం,మద్దిలేటి,రాముతదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శిగా చిన్నరాముడు ఎన్నిక

**విశాలాంధ్ర - కోడుమూరు :** ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శిగా ఎం చిన్న రాముడు,అధ్యక్షులుగా గడ్డం నాగరాజులను ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. ఆదివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో నియోజకవర్గ కమిటీని ప్రకటించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోడుమూరు ఇంచార్జి నాయకులు బి కృష్ణ, మండల కార్యదర్శి బి రాజు,పట్టణ కార్యదర్శి ఏ రాముడులు పాల్గొన్నారు. నూతన తాలూకా కార్యదర్శిగా ఎం.చిన్నరాముడు, అధ్యక్షులుగా గడ్డం నాగరాజు, ఉపాధ్యక్షులుగా బి.బజారి,విష్ణులు,సహాయ కార్యదర్శులుగా ఆటో మధు,బెలగల్ మల్లికార్జున, కోశాధికారిగా బాలరాజు,మణిలతో కలిపి 9మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.మునెప్ప మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందన్నారు దేశంలో కార్మికులకు భద్రత లేదని,కార్మిక హక్కులు, సమస్యల కొరకు మరిన్ని ఉధృతమైన పోరాటాలు కొనసాగించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు,హమాలి కార్మికులు,ఆటో, మోటార్ వర్కర్స్ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని, వారికి భద్రత కల్పించాలని తెలిపారు.స్వచ్ఛభారత్ కార్మికులకు సకాలంలో జీతాలుఅందించాలని,కార్మికుల కడుపు కొట్టే చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.నూతనంగా ఎన్నికైన నాయకులునియోజకవర్గంలో కార్మికుల కొరకు పని చేయాలని భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరగబోయే ఉద్యమాలలో కార్మికులను కలుపుకొని పోరాటాలు కొనసాగించాలని, ఏఐటీయూసీ కార్మిక సంఘాన్ని అభివృద్ధి పడేలా కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు దూళ్ళ భాస్కర్,మునిస్వామి లతోపాటు హమాలి వర్కర్స్ యూనియన్,ఆటో వర్కర్స్ యూనియన్, మోటర్ వర్కర్స్ యూనియన్,జీప్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్, గూడూరు,సి.బెలగల్ ఏఐటీయూసీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప-గడపతో యువనాయకుడి ప్రజా బాట

**విశాలాంధ్ర- ఆదోని :** ప్రజా సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పెట్టుకొని ఆదోని నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు జయ మనోజ్‌రెడ్డి గడప-గడపతో ప్రజాబాట పట్టారు. నియోజకవర్గంలో గ్రామాలతో పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో గడప -గడప కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజలతో కలిసి సమస్యలు తెలుసుకొని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అంటూ ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో, వార్డుల్లో సమ స్యలు పరిష్కారం కాలేదని, ప్రతిపక్షాలు, సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే సహాయంతో పరిష్కరిస్తూ తన మార్క్ రాజకీయం చేస్తు నియోజకవర్గంలో యూత్ ఐకాన్‌గా పేరు పొందాడని చెప్పవచ్చు. ఆదోని నియోజకవర్గంలో ఇప్పటి వరకు 14సార్లు సాధారణ ఎన్నికలు జరిగాయి, ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారి తనయులు కొంత మంది రాజకీయాల్లోకి వచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సాయిప్రసాద్‌రెడ్డి తనయుడిగా మనోజ్‌రెడ్డి 2019లో ప్రత్యేక్ష రాజకీయాల్లో వచ్చి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక ఫాలొయింగ్ ఏర్పాటు చేసుకొని రాజకీయ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసు కుంటున్నాడని చెప్పవచ్చు. రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్ష నాయకులైన, తనను విమర్శించేవారైనా, తనకంటే వయసులో పెద్దవారైనా అన్నా, అంకుల్, అమ్మ, అక్క అంటూ పలకరిస్తూ ప్రేమగా మాట్లాడుతూ ప్రజల్లో, యువతలో మంచి క్రేజ్ సంపాదించాడు. సహాయం కోసం తన ఇంటి గడపకు వచ్చే ప్రతి ఒక్కరికి తన వంతు సహాయంగా యువతను ప్రోత్సాహిస్తూ ప్రైవేట్ ఉద్యోగాల కోసం కోచింగ్, జాబ్ మేళ, క్రీడల్లో రాణించే వారికి క్రీడ కిట్లు, చదువులో రాణించే వారికి ప్రోత్సాహం, పేదల పెళ్లిలకు ఆర్థిక సహాయం, మట్టి ఖర్చులకు, పుస్తకాలు ఎన్నో సేవలు చేస్తు భరోసా కల్పిస్తున్నాడు. పార్టీలకు అతీతంగా మనోజ్‌రెడ్డి చేస్తున్న సహాయ సహకారాలు చేస్తు ఆదోని యూత్ ఐకాన్‌గా ప్రజల్లో, యూత్‌లో రోజు రోజుకి క్రేజ్ పెరుగుతోందని చెప్పవచ్చు. పార్టీ కోసం అహర్నిషలు కష్టపడిన కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా వుంటానని చెబుతూ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలుస్తున్నాడు. పట్టణం లోని వార్డుల్లో ప్రతి ఒక్కరి సమస్యలను ఓపికగా వింటూ మహిళల మన్ననలు పొందుతున్నాడు. రాబోవు కాలంలో ఆదోని నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా మనోజ్‌రెడ్డి పోటీ చేయాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**విశాలాంధ్ర-కోసిగి :** మండల పరిధిలోని చింతకుంట వయా పల్లెపాడు మీదుగా మాలపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఏఐ ఎస్ఎఫ్ నాయకులు, ఆటో డ్రైవర్లు ఆదివా రం గుంతలపై మట్టి పూడ్చి నిరసన వ్యక్తం చేశారు.ఏఐఎస్ఎఫ్ తాలూ కా అధ్యక్షులు వీరేష్,ఆటో డ్రైవర్స్ ఈరేడ్డి, నరసింహులు, లు మాట్లాడుతూ చింత కుంట,మాలపల్లి రోడ్డు పూర్తీగా దయనీయ స్థితిలో ఉందని, రోడ్డు పగిలి పోయ్ రెండు నెలలుగా ఒక్క ప్రభుత్వ బస్సులు కూడా నడపలేని పరిస్థితికి చేరిందన్నారు. ప్రజలు ప్రయాణికులు మాలపొల్లి నుంచి పల్లేపాడు చింతకుంట కోసిగి రావడానికి నరకయాతన అనుభవిస్తూ నానా అవస్థలు పడుతున్నారన్నారు. మరోపక్క రోడ్డుకూడా కంకర,తేలడంతో అడుగుకోక గుంతలు ఉండడంతో ప్రమాదకరంగా రోడ్డు మారిందన్నారు.గర్భిణి స్త్రీలు ప్రభుత్వ హాస్పిటల్ కు ఆటోలో తీసుకొని వెళ్లలేని పరిస్థితి నెలపొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సైతం కోసిగి లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ హై స్కూళ్లకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిదంగా పలుమార్లు విద్యార్థులు,ప్రజలు , వాహన దారులు,ప్రమాదాలు జరగకుండా కూడా ఆటోల ద్వారా మట్టితోలి గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచినా రోడ్డు పరిస్థితులు గురించి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మారెప్ప,దేవపుత్ర, ఈరన్న, కొండయ్య,మారెప్ప,నర్సిరెడ్డి,వీరేష్,ఎల్లప్ప,నర్సారెడ్డి విద్యార్థులు, దేవామని, అశోక్,లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్ కోసం శంకుస్థాపన చేసిన స్థలం సందర్శన

**విశాలాంధ్ర - కర్నూలు లీగల్ :** కల్లూరు ముజఫర్‌నగర్‌లో గత టీడీపీ ప్రభుత్వంలో రైతుబజార్ కోసం శంకుస్థాపన చేసిన స్థలాన్ని సందర్శించిన పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2017లో పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 31 వ వార్డ్ ముజఫర్ నగర్ మునిసిపల్ కర్పోరేషన్ స్థలంలో 52లక్షల రూపాయలు మంజూరు చేసి కల్లూరు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు నేరుగా కూరగాయలు అందుబాటులో అమ్ముకొడానికి ఉండాలని రైతు బజార్ కోసం 52లక్షల రూపాయలు తెదేపా ప్రభుత్వం లో నిధులు మంజూరు చేసి కాంపౌండ్ వాల్, గేట్ పనులు ప్రారంభించడం జరిగింది కానీ ఆ పనులు మధ్యలో ఆగివడం మరియు ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక దాన్ని పూర్తిగా పక్కన పెట్టడం జరిగింది. అంతేకాకుండా కర్నూలు మార్కెట్ యార్డ్ లో రైతుల కోసం 7కోట్ల రూపాయల నిధులతో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే మధ్యలో పనులు ఆగిపోవడం మరియు ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులు పూర్తిగా పక్కన పెట్టారు అని గౌరు చరిత మండిపడ్డారు. ఆ స్థలాలనీ సందర్శించి ఈ రైతు బజార్ పనులు మరియు కోల్డ్ స్టోరేజ్ పనులు పూర్తి కావాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చి చంద్రబాబు గారు ముఖ్య మంత్రి గా వస్తేనే పనులు పూర్తి అవుతాయి అని గౌరు చరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యస్ వి రామకృష్ణ,ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్,మైనారిటీ నాయకులు బషీర్,పీయు మాదన్న,టైలర్ నాగరాజు, సంపతి లక్ష్మి రెడ్డి,రవి ప్రకాష్ రెడ్డి,పవన్ కుమార్, వై జగన్ రెడ్డి, కృష్ణఫర్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతికి సంతాపం

**విశాలాంధ్ర - కర్నూలు :** సామాన్యుని వేష, భాష, యాసలో పాడి, ఆడి ప్రజలను చైతన్య పరిచిన విప్లవ గాయకుడు గద్దర్ మృతికి చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమాజ మార్పు కోసం దోపిడీలేని సోషలిస్టు సమాజ నిర్మాణమే లక్ష్యం గా జరిగిన వామపక్ష ఉద్యమాలకు గొంతుక గా గద్దర్ తన జీవితాన్ని అంకితం చేసి ప్రజలను చైతన్య పరిచేందుకు నిరంతరం శ్రమించిన గొప్ప విప్లవ కళాకారుడు, ఆయన మరణం వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు. గద్దర్ భౌతికంగా మరణించినా ఆయన పాటలు ప్రజల హృదయాల్లో చిరస్తాయిగా నిలిచే ఉంటాయి. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి ని కె. రామాంజనేయులు ఒక ప్రకటన లో తెలియజేశారు.

## రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

**విశాలాంధ్ర - ఆస్పరి :** మండల పరిధిలోనే వలగొండ గ్రామంలో ఆదివారం ఆలూరు సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ముందుగా స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ ప్రధాన వీధుల గుండా బీసీ, ఎస్సీ కాలనీలా మీదుగా ఫ్లాగ్ మార్చ్ సాగింది. ఈ సందర్భంగా ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ జూలై 29వ తేదీన వలగొండ గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా పీర్ల చావడి ఆలాయి గుంత దగ్గర సావుసోన్ ఆడుతూ బీసీ, ఎస్సీ సామాజిక వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో ఒక వర్గం వారిని అరెస్టు చేసి చేసి రిమాండ్ కి పంపడం జరిగిందన్నారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, అలాగే ప్రజలలో ప్రశాంతమైన అనుభూతిని కలిగించడం దీని ఉద్దేశ్యమని సీఐ తెలిపారు. ప్రజలు ఎలాంటి ఘర్షణలకు వెళ్లకుండా శాంతియుతంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వరప్రసాద్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మ దగ్ధం

**విశాలాంధ్ర- కర్నూలు లీగల్ :** పుంగనూరులో చంద్రబాబు నాయుడు పర్యటన ద్వారా అక్కడ ఉన్న టీడీపీ కేడర్ ను రెచ్చగొట్టి ఆ ప్రాంతంలో ఘర్షణలకు ఆజ్యం పోసిన చంద్రబాబు నాయుడు వైఖరికి నిరసనగా ఆదివారం కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు చెన్నమ్మ సర్కిల్లో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కల్లూరు అర్బన్ లోని కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేసి,డౌన్ డౌన్ చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 16 వార్డులలోని కార్పొరేటర్లు,పలువురు రాష్ట్ర, జిల్లా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.